# వేసవిలో మారే మనసు



**– మానసికస్థితిని ప్రభావితం చేసే ఎండకాలం!**

వేసవి అంటేవెలుతురు, వేడి, వడగాలి, చెమటలు, మామిడి పండ్లు, కూలర్ గాలులు మాత్రమే కాదు. ఇది మనుషుల బుద్ధి, భావోద్వేగాల, బంధాల, శరీర–మనస్సుల సమన్వయానికి పరీక్షా కాలం కూడా. ఈ కాలం లోపలికి చూసే, మనస్సులోకి పోయే ఆత్మయాత్రకు మొదలు. వేసవిని కేవలం సహజ ఋతువు కాదు మనస్సు ప్రతిబింబించే ఒక మానసిక వేదికగా చూడాలి.

సూర్యకాంతిలో ప్రసన్నత – శాస్త్రీయంగా, భావోద్వేగంగాసూర్యకాంతి పెరిగే వేసవి కాలంలో శరీరంలోని విటమిన్–డి స్థాయులు పెరిగి, మెదడులో సెరటోనిన్ అనే నెయూరో ట్రాన్స్‌మిట్టర్ ఉత్పత్తి అవుతుంది. ఇది 'హ్యాపీనెస్ హార్మోన్' అని పేరు. దీని ప్రభావంతో మానసికంగా ఉత్సాహం, శాంతి కలుగుతాయి. అందుకే వేసవిలో సృజనాత్మకత, ప్రయోగాత్మక ఆలోచనలు ఎక్కువగా వస్తాయి. అమెరికా సైకాలజికల్ అసోసియేషన్ నివేదిక ప్రకారం – వెలుతురు తక్కువగా ఉన్న దేశాల్లో డిప్రెషన్ కేసులు ఎక్కువగా కనిపిస్తాయి. ఈ కాలాన్ని బాగా ఉపయోగించుకుంటే మన మానసిక స్థితిలో స్థిరత్వాన్ని పొందవచ్చు.

**వేసవి –బంధాలకు ఊపిరిలా**

ఈ కాలం సాంప్రదాయంగా సమ్మేళనాల, కుటుంబ వేడుకల కాలం. వేసవి సెలవులు, వివాహ వేడుకలు, ప్రయాణాలు ౧ ఇవన్నీ మన బంధాలను మరింత బలపరచే సందర్భాలుగా మారతాయి. మన మెదడులో డోపమైన్ అనే హార్మోన్ విడుదలై, మనలో ఆనందాన్ని, అనుబంధాన్ని పెంచుతుంది. బంధాలు మన మానసిక ఆరోగ్యానికి బలంగా నిలవగల సామర్థ్యం ఉన్న రక్షణ కవచాలు.

పరిశోధనల ప్రకారం సాంఘికంగా అనుసంధానమైన వ్యక్తులు ఒత్తిడికి తక్కువగా లోనవుతారు. వేసవి అనేది మన బంధాలను రీచార్జ్ చేసుకునే కాలం.

**నాస్టాల్జియా – చిన్ననాటి జ్ఞాపకాల మానసిక విలువ**

వేసవి అనగాం చిలిపి మామిడి దొంగతనాలు, నడిరోడ్డులో నీటి మోట్ల చప్పుడు, పల్లెలో దారిచాటు చెట్ల నీడ గుర్తొస్తాయి. ఈ జ్ఞాపకాలు మనసులో ఆనందాన్ని కలిగించడమే కాదు – మనలో భద్రతా భావాన్ని, విలువలపై నమ్మకాన్ని పెంచుతాయి. దీనిని సైకాలజీలో "నాస్టాల్జిక్ రిట్రీవల్ ఫర్ ఎమోషనల్ స్టెబిలిటీ" అంటారు.

వేసవిలో జ్ఞాపకాలకు లేఖలు రాయడం, ఫోటోలు చూడడం వంటి పనులు మానసిక దృఢత్వాన్ని పెంచుతాయి. మనిషిగా మన అనుబంధాల విలువను గుర్తుచేస్తాయి.

**వేడి వేడి మానసిక అలసట – అర్థం చేసుకోకపోతే ప్రమాదమే**

వేడి వాతావరణం శరీరపు థర్మోరెగ్యులేషన్ ప్రక్రియను గందరగోళం చేస్తుంది. దీనివల్ల అలసట, అసహనం, చిరాకు ఎక్కువగా కనిపిస్తాయి. మన అడ్రినల్ గ్లాండ్స్ పై ఒత్తిడి పెరిగి, "ఫైట్ ఆర్ ఫ్లైట్" స్పందన ఎక్కువగా ఉంటుంది. దీని ప్రభావంగా నిర్ణయాల్లో స్పష్టత ఉండదు. గందరగోళం ఎక్కువగా అనిపిస్తుంది.

ఇది ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, మానసిక రుగ్మతలకు గురైనవారిలో తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది. అలాంటి సమయంలో ప్రాధాన్యతలలో తేలిక, విరామం, హైడ్రేషన్, నిద్ర – ఇవన్నీ అత్యవసరాలు.

నిద్ర – వేసవిలో మిగిలే పెద్ద సమస్య

ఎండ వేడి వల్ల రాత్రిపూట మెలటోనిన్ ఉత్పత్తి తగ్గిపోతుంది. ఇది నిద్ర ప్రారంభానికి అవసరమైన హార్మోన్. దీని లోపం వల్ల నిద్రతగలదు కానీ నిద్రలో స్థిరత్వం ఉండదు. ఉదయాన్నే అలసట, అసహనం, ఒత్తిడి మొదలవుతాయి. దీని ప్రభావం ఎమోషనల్ రెగ్యులేషన్ పై తీవ్రంగా పడుతుంది. వేసవిలో పిల్లలకు ఇది ఎక్కువగా కనిపించే సమస్య. ప్రత్యేకంగా తల్లిదండ్రులు దానిపై దృష్టి పెట్టాలి.

**వేసవిని ఆరోగ్యంగా, ఆనందంగా గడిపేందుకు కొన్ని సూచనలు**

1. ప్రతి రోజు కనీసం 15 నిమిషాలు వెలుతురులో గడపండి –సెరటోనిన్ పెరుగుతుంది.
2. ఒకే సమయానికి పడుకుని, ఒకే సమయానికి లేచే అలవాటు చేసుకోండి.
3. ఫోన్లు, స్క్రీన్ టైం తగ్గించండి – మెదడుకు రిలీఫ్ ఇస్తుంది.
4. జ్ఞాపకాలను రాసుకుంటే మానసిక స్థితి శాంతంగా మారుతుంది.
5. ప్రతిరోజూ తేలికపాటి వ్యాయామం చేసుకోండి – శరీరం–మనసుకు బలం.
6. పరిసరాల్లో ప్రకృతిని ఆస్వాదించండి – హార్మోనల్ బ్యాలెన్స్ మెరుగవుతుంది.
7. నచ్చిన పుస్తకాలు చదవండి – అవే మనల్ని శాంతి వైపు నడిపిస్తాయి.
8. కొత్త కళలు, హాబీల్లో పాల్గొనండి – సృజనాత్మకతకు ఆహ్వానం.
9. మీ బంధాలపై దృష్టి పెట్టండి – అవే మానసిక కవచాలు.
10. రోజుకు కనీసం పది నిమిషాలు మౌనం పాటించండి %–% అంతరంగాన్ని వినండి.

వేసవి అనేది మనిషిని వెలుపలి వేడిలో కాల్చే కాలం కాదుబీ లోపల వెలిగించే కాలం. ఎండల వెనుక ఎప్పుడూ ఒక మనస్సు వెలుగు ఉంది. అదే మన వ్యక్తిత్వానికి, భావోద్వేగ సమతుల్యతకు, బంధాల దృఢత్వానికి బలమయిన ఆధారం. వేసవిని ఒక తాత్కాలిక అసౌకర్యంగా కాకుండా, ఆత్మాన్వేషణకు, మానసిక వికాసానికి అవకాశంగా మలుచుకుంటే అది మన జీవితాన్ని మార్చే కాలంగా మారుతుంది.

వ్యాస కర్త
చెరుకు జంగయ్య గౌడ్




## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
నిజం బయటకి తీయటం కోసం, నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్ సంప్రదించండి.
అన్ని వేళాల మీతో పాటు ఉంటుంది.
ఈమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**


## అంతర్జాతీయ మాతృ దినోత్సవ వేడుకలు

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ నుంచి స్ఫూర్తిదాయక కార్యక్రమం



**దేవరకొండ, మే 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాలక్ష్మి మహిళ వృద్ధాశ్రమంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎన్.వీ.టీ, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్,గౌరవ అధ్యక్షులు కొంద్ర శ్రీశైలం యాదవ్,అధ్యక్షురాలు సంధ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో ఉన్న తల్లులకు శు భాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. అనంతరం అధ్యక్షుడు ఎన్.వీ.టీ మాట్లాడుతూ, "వృద్ధాశ్రమంలో ఉన్న తల్లులందరికీ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటూ, వారికి చేతనైనంత వరకు సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తుంది,"అని తెలియజేశారు. తల్లిని గౌరవించడమే నిజమైన సుసంస్కృతి అని గుర్తుచేస్తూ తల్లి తన బిడ్డల కోసం కొవ్వొత్తిలా కరిగిపోతూ వెలుగునిస్తుంది. అలాంటి తల్లిని ఎప్పుడూ గౌరవించాలి, బాధ పెట్టకూడదు,అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో ఉన్న తల్లులకు పండ్లు, బ్రెడ్ అందజేసి భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్, బత్తుల అమర్, తాళ్ల సురేష్, కె. సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

## రామావత్ కనిలాల్ నాయక్ విగ్రహ ఆవిష్కరణ పాల్గొన్న మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



**నల్గొండ, మే 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ తండ్రి కీ.శే. రామావత్ కనిలాల్ నాయక్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పాల్గొని పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆయనతో పాటు బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు,జిల్లా నాయకులు,రవీంద్ర కుమార్ కుటుంబ సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రామావత్ కనిలాల్ నాయక్ ప్రజా సేవకు అంకితమై, నాయకత్వ పరంగా ఆదర్శప్రాయంగా నిలిచారని పలువురు కొనియాడారు.

# పేద ప్రజల ఆకలి తీర్చేందుకే సన్నబియ్యం పంపిణీ

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్, మే 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రాష్ట్ర ప్రభుత్వం పేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో తీసుకువచ్చిన సన్న బియ్యం పథకం ఎంతో చేయూత ఇస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలంలోని వెంకమ్మ గూడ గ్రామంలో చిర్ర నర్సింహులు ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ధనికులతో సమానంగా పేదలకు కూడా సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రభుత్వం



ప్రారంభించిందని తెలిపారు.సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందులో ఇండ్లు, రేషన్ కార్డులు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, మాజీ సర్పంచ్ రజనిత, వీరేందర్ గౌడ్, మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పసుల బుచ్చయ్య, ఎం అంజం కుమార్ గౌడ్, సాములయ్య, కాంగ్రెస్ అధ్యక్షుడు వద్దే శీను,గుండాల వేణు,రాజశేఖర్, దేవేందర్, వద్దే కృష్ణ,ఆవుల శివ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనుల పరిశీలన

**గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం: గూడూరు శ్రీనివాస్ రెడ్డి**

**కడ్తాల్, మే 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కడ్తాల్ మండలంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సిడిఎఫ్ ఫండ్ మరియు ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా నిర్మాణం జరుగుతున్న డ్రైనేజీ పనులను డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత – "కడ్తాల్ పట్టణంలోని 12వ, 13వ



వార్డుల్లో 10 లక్షల రూపాయల వ్యయంతో డ్రైనేజీ నిర్మాణం జరుగుతోంది. పనులు వేగంగా కొనసాగుతున్నాయి. కొద్ది రోజులలో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం" అని పేర్కొన్నారు. అలాగే, కడ్తాల్ మండలంలోని పలు గ్రామాల్లో మొత్తం 1.30 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధులు కేటాయించబడ్డాయని వివరించారు. "ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అదే దిశగా పని చేస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ్ రాజేష్, మాజీ సర్పంచ్ చంద్రయ్య, మాజీ వార్డు మెంబర్ మంకీ శ్రీను, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాను కిరణ్, తుప్పరి మహేష్, కాల శ్రీకాంత్, గురిగిళ్ళ రామకృష్ణ, ఎస్సీ సెల్ నాయకులు శ్రీకాంత్, నరేష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**నకిరేకల్ మే 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కట్టంగూరు మండలం రామచంద్ర పల్లె గ్రామానికి చెందిన మహేందర్ అమరేందర్ వాళ్ళ నాన్నగారు ఇటీవల మరణించాడు విషయాన్ని తెలుసుకున్న తన స్నేహితులు ఆ కుటుంబానికి 10000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో మే రెడ్డి ప్రవీణ్ రెడ్డి కొమిరిశెట్టి జగన్ ఏసబోయిన నవీన్ కుంభం పవన్ ఘర్షకోటి నాగరాజు ఉపేందర్ నర్సింగ్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు

